www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

SIDDIPET POWER
TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

సంపుటి: 01 | సంచిక: 22 | హైదరాబాద్ | శుక్రవారం | 11-04-2025 | పేజీలు: 04

## విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం..

ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ నేతలతో వైఎస్ జగన్ సమావేశం..
విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం..
ఈ సిద్ధాంతాన్ని నేను గట్టిగా నమ్ముతాను..
కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లాం..
ఆ ప్రస్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది..



02

## ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది..
# నా బ్రాండ్ ఇదే..

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు
ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా
ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే..







**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**

భారతదేశం ఇప్పుడు ప్రపంచదేశాలతో పోటీ పడుతోందంటే అందుకు ఆనాడు నెహ్రూ చూపిన దార్శనికతే కారణమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రంగారెడ్డి చిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు శాఖపై తనకు స్పష్టమైన ఆలోచన ఉందని చెప్పారు. అనంతరం భారతదేశ విద్యావ్యవస్థ గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో ఉన్న గొప్ప

మిగతా 2వ పేజీలో

## వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులను
# ఆదుకోవాలి..

రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా

రైతులను ఆదుకోవాలని హరీశ్‌రావు డిమాండ్
నష్టపోయిన రైతులకు
20 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి



**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**

అకాల వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.. ఈసిద్దిపేట నియోజకవర్గంలో బుధవారం రాత్రి కురిసిన వడగండ్ల వాన అన్న దాతలకు తీవ్ర నష్టం చేసిందని, రైతుల అరుగాళ్ల కష్టం నేల పాలయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న, మామిడి పంటలపై అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందన్నారు.. నష్ట పోయిన పంటలకు 20 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని

మిగతా 2వ పేజీలో

## కాంగ్రెస్ అంటేనే కరప్షన్
## అని మరోసారి రుజువైంది

డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతిపై మండిపడ్డ రాకేశ్ రెడ్డి
మరోవైపు గ్రూప్ 1 ఫలితాల్లో గోల్ మాల్



02

## బీహెచ్ఈఎల్‌లో క్రికెట్ బెట్టింగ్ ముఠా
# గుట్టు రట్టు...

మాదాపూర్ ఎస్ఓటీ బృందం
బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇంటిపై దాడి
6 ఎకౌంట్స్ సీజ్
2.55 లక్షలు ఫ్రీజ్



02

## కాంగ్రెస్ అంటే కమీషన్లు
# దండుకోవడం

కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్

అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం
బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు


నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు
16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు



02

## గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే
# రాహుల్ లక్ష్యం

గ్రామీణ స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతానికి రాహుల్ ప్రాధాన్యం
కుల గణన సర్వేకు కాంగ్రెస్ మద్దతు - సమాన వనరుల పంపిణీ లక్ష్యంగా నిర్ణయం
జిల్లా అధ్యక్షులు విధాన నిర్ణయాల్లో కీలకపాత్రలో ఉండాలని ఏఐసీసీ నిర్ణయం



02

## హరీశ్‌రావుది వన్‌సైడ్ లవ్.. ఆయనకు ప్రేమ లేదు


కేసీఆర్‌కు హరీశ్ రావు మీద ప్రేమ లేదు
కానీ హరీశ్ రావుకు కేసీఆర్‌పై ప్రేమ ఉంది..
ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హరీశ్ రావుపై తీవ్ర విమర్శలు
మీరు పడగొట్టిన రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నిలబెట్టిండు
తెలంగాణలో మీకుటుంబమే నిలబడింది



02

## ఎయిర్‌పోర్టులో బీఆర్ఎస్
# మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్
- ఏడాదిన్నర క్రితం దుబాయ్ వెళ్లిపోయిన షకీల్
- తల్లి అంత్యక్రియల కోసం వచ్చి పోలీసులకు చిక్కిన షకీల్



02

## తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటివి కాంగ్రెస్ ప్రభుత్వాలు

- తెలంగాణలో ఆ పార్టీ నుంచి రేవంత్ రెడ్డే చివరి సీఎం
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సెటైర్



# కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం



**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**

ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు.

''నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు

16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు

ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదు

ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదు

శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి

శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి

పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు

నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు

కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ?

హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా!

అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!'' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం..

- **ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ నేతలతో వైఎస్ జగన్ సమావేశం..**
- **విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం..**
- **ఈ సిద్ధాంతాన్ని నేను గట్టిగా నమ్ముతాను..**
- **కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లాం..**
- **ఆ ప్రస్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది..**

**కర్నూలు ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**

విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం.. ఈ సిద్ధాంతాన్ని నేను గట్టిగా నమ్ముతాను అన్నారు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. ఉమ్మడి కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు జగన్.. ఈ సమావేశానికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇవాళ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో చూస్తున్నాం. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లాం.. ఆ ప్రస్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎదిగింది. ఆరోజు నుంచి నాతోనే మీరంతా అడుగులు వేశారు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకూ నాతోనే ఉన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం. విలువలకు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన పార్టీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.. ఈ రెండు పదాలే పార్టీని నడిపించాయి. గట్టిగా ఈ సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. నాలో ఈరెండింటిని చూసి నాతోపాటుగా అడుగులో అడుగు వేశారని గుర్తుచేసుకున్నారు..

**రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం..**

ఇవాళ్టికి కూడా పార్టీకి చెందిన ఏ నాయకుడైనా గర్వంగా కాలర్ ఎగరవేసుకుని ప్రజల వద్దకు వెళ్లగలడు అన్నారు వైఎస్ జగన్.. ప్రతి కుటుంబాన్ని చిరునవ్వుతో పలకరించి ఆశీస్సులు తీసుకునే కెపాసిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే ఉందన్న ఆయన.. మనం రాకముందు రాజకీయాలు ఒకలా ఉండేవి. మనం వచ్చిన తర్వాత రాజకీయాలకున్న అర్థాన్ని మార్చాం. ఇచ్చిన మాటకు ఎవరైనా కట్టుబడి ఉండాలని చెప్పాం.. రాజకీయ అవసరాలకోసం గతంలో ఇష్టం వచ్చినట్టు మేనిఫెస్టో ఇచ్చేవారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని చెత్తబుట్టలో వేసేవారు. మనం వచ్చాక, మేనిఫెస్టోను ఒక పవిత్రమైన గ్రంథం మాదిరిగా భావించాం. ప్రతి అంశాన్నీ నెరవేర్చాలని తపన, తాపత్రయం పడ్డాం. కోవిడ్ ఉన్నా సరే అన్ని హామీలను నెరవేర్చాం. సంక్షోభం ఉన్నా, ఏరోజూ సాకులు వెతుక్కోలేదు. 99 శాతం పైచిలుకు హామీలను నెరవేర్చాం. గడపగడపకూ ప్రతి ఇంటికీ వెళ్లాం. ఇన్ని చేసినా మనం ఓటమి చెందామని ఆవేదన వ్యక్తం చేశారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. దీనివల్ల పదిశాతం ప్రజలు చంద్రబాబును నమ్మారు. జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబు కూడా చేస్తాడని నమ్మారు. జగన్ కన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు అన్న మాటలను నమ్మారు.. చంద్రబాబు మారాడేమోనని ప్రజలు నమ్మారు. అందుకే 50 శాతం నుంచి 40 శాతానికి ఓటు షేరు తగ్గిందని వివరించారు..

చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టాడు. చంద్రబాబు నాయుడు హామీలు నెరవేరుస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. మాట ఇచ్చాను కాని, ఇప్పుడు భయం వేస్తుందని చంద్రబాబు ఇప్పుడు అంటున్నాడు అని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నాడు. ప్రతిరోజూ అబద్ధాలు చెప్తున్నాడు. జగన్ ఉన్నప్పుడు నాలుగువేళ్లూ నోట్లోకి వెళ్లాయని ప్రజలు అనుకున్నారు. ఇప్పుడు ఉన్న ప్లేటును చంద్రబాబు లాగేశాడని అంటున్నారని వ్యాఖ్యానించారు.. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో పూర్తి తిరోగమనం. ఆరోగ్యశ్రీకి 3500 కోట్లు బకాయి పెట్టారు. వైద్యం చేయలేమని ఆస్పత్రులు చెప్తున్నాయి. ఏ రైతుకూ గిట్టుబాటు ధర రావడంలేదు. రైతులకు పెట్టుబడి సహాయం అందడంలేదు. ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెన అందడంలేదు. పరిపాలనలో పారదర్శకత పూర్తిగా పక్కకు పోయిందని విమర్శించారు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్..

**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇవాళ ఆయన్ను అరెస్టు చేశారు. షకీల్‌పై పలు కేసుల్లో అరెస్టు వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా 2023లో ప్రజా భవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసు ఉంది. ఈ ప్రమాదానికి కారణమైన తన కుమారుడు రహేల్‌ను తప్పించారని షకీల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన తర్వాత రహేల్ దుబాయ్‌కి పారిపోవడానికి షకీల్ సహకరించారని పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో షకీల్‌ను ఏ3 నిందితుడిగా చేర్చారు.

ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ పరారీలో ఉన్నారని గతంలో హైదరాబాద్ పోలీసులు ప్రకటించారు. ఏడాదిన్నర కాలంగా షకీల్ రాష్ట్రం విడిచి దుబాయ్‌లోనే నివసిస్తున్నారు. తాజాగా, ఆయన తల్లి మరణించడంతో అంత్యక్రియల్లో పాల్గొనేందుకు షకీల్ ఇవాళ ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన రాకపై సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమయ్యారు. శంషాబాద్ రాగానే అరెస్టు చేశారు. అయితే మానవతా దృక్పథంతో తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు పోలీసులు షకీల్‌కు అనుమతి ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు ఆయనను బోధన్‌కు తీసుకువెళ్తున్నట్లు సమాచారం.

**కేసు వివరాలు ఇవే..**

డిసెంబర్ 23, 2023న తెల్లవారుజామున షకీల్ కుమార్ రహేల్ అతి వేగంగా కారు నడుపుతూ ప్రజాభవన్ ఎదుట ఉన్న బారికేడ్లను ఢీకొట్టాడు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు ఉన్నారు. ఈ ఘటనలో బారికేడ్లు ధ్వంసం కాగా.. కారు ముందు భాగం కూడా తీవ్రంగా దెబ్బతింది. ప్రమాదం తర్వాత రహేల్ అక్కడి నుంచి పారిపోయాడు. పంజాగుట్ట పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా రహేల్ కారు నడుపుతున్నట్లు గుర్తించారు.

# ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ ఇదే

మొదటిపేజి తరువాయి

వర్సిటీలన్నీ కూడా నెహ్రూ స్థాపించినవేనన్నారు.

''యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనది. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయి. నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయి'' అని వ్యాఖ్యానించారు.

''ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానంసంపాదించుకున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్ ను గుర్తుంచుకుంటారు. అలాగే ఇవాళ నేను క్రియేట్ చేసిన నా బ్రాండ్ "యంగ్ ఇండియా". మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నాం. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం'' అని తెలిపారు.

''ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నాం. ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోంది'' అని ఆవేదన వ్యక్తం చేశారు.

''ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీస్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సైనిక్ స్కూల్ కు ధీటుగా పోలీస్ స్కూల్ ను తీర్చి దిద్దాలి. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. పోలీస్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్ కు ఆర్థిక సాయం అందించాలి. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలి. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది'' అని వ్యాఖ్యానించారు.



# కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని మరోసారి రుజువైంది..

**డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతిపై మండిపడ్డ రాకేశ్ రెడ్డి**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**



డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతి జరిగిందని ఆధారాలను సైతం సేకరించి అభ్యర్థులు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి మండిపడ్డారు. రిజర్వేషన్ క్యాటగిరీల్లో మొదట 33 మందిని భర్తీ చేసినప్పుడు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన అనేక మంది అభ్యర్థులను కాదని ఎటువంటి ప్రతిభ చూపకుండా దొంగ సర్టిఫికెట్లు పెట్టినటువంటి వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. పెద్దఎత్తున డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు వచ్చినా, ఫిర్యాదులు చేసినా మూడు సార్లు సర్టిఫికెట్లు పరిశీలించి కూడా ఇప్పటికీ ఆ నివేదికను ప్రభుత్వం బయట పెట్టడం లేదని విమర్శించారు.

ఓపెన్ క్యాటగిరీలో ఉన్న 63 మందిని ఎప్పుడు భర్తీ చేస్తారని ప్రతి రోజు అభ్యర్థులు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షిణాలు చేస్తున్నా కనీసం సమాధానం చెప్పేటోడే లేడని ఏనుగుల రాకేశ్ రెడ్డి మండిపడ్డారు. ఒకవైపు గ్రూప్ 1 ఫలితాల్లో గోల్ మాల్ మరోవైపు డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతి.. ఏంది ఈ ఘోరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల దగ్గర 20 పర్సంటేజ్, పెన్షనర్ల దగ్గర పర్సంటేజ్, పర్మిషన్ కి పెమెంట్స్, పథకాల వర్తింపు కోసం పైసలు, ఉద్యోగాల భర్తీలో డబ్బులు చేతులు మారడం... ఇలా కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని మరోసారి రుజువు చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై విచారణ చేపట్టి వాస్తవాలను తేల్చాలని అన్నారు. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల్ని తక్షణమే భర్తీ చేయాలని.. స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీహెచ్ఈఎల్‌లో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు...

- **మాదాపూర్ ఎస్ఓటీ బృందం బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇంటిపై దాడి**
- **6 ఎకౌంట్స్ సీజ్**
- **2.55 లక్షలు ఫ్రీజ్**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**



క్రికెట్ బెట్టింగ్ పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా బీహెచ్ఈఎల్‌లో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టయ్యింది. ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తోంది ఓ ముఠా. వాట్సప్ కాల్స్ ఆధారంగా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ బృందం బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇంటిపై దాడి చేసింది. పఠాన్ చెరువుకు చెందిన చిరంజీవి, కృష్ణను రెడ్ హ్యాండెడ్‌గా ఎస్ఓటీ టీం పట్టుకుంది. ఆర్గనైజర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 6 ఎకౌంట్స్ సీజ్ చేసి అందులో ఉన్న 2.55 లక్షలు ఫ్రీజ్ చేశారు అధికారులు. కేటుగాళ్లు ఇతర రాష్ట్రాలలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.

దానికి మధ్యవర్తి వహిస్తూ హైదరాబాద్ లో బెట్టింగ్ నిర్వహిస్తున్నారు ముఠా సభ్యులు. వాట్సాప్ కాల్స్ చేసి సమాచారం ఇస్తోంది ముఠా. ఎకౌంట్స్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేస్తే పట్టుబడుతామని.. నేరుగా క్యాష్ కలెక్ట్ చేస్తున్నారు నిర్వాహకులు. గెలిస్తే నేరుగా క్యాష్ తీసుకొని బెట్టింగ్ ముఠా వారికి అందజేస్తోంది. బెట్టింగ్ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తోంది ఎస్ఓటీ టీమ్. బెట్టింగ్ లో ముఖ్యమైన వ్యక్తులను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.



# హెచ్‌సీయూకు సెంట్రల్ ఎంపవర్ కమిటీ

## నేడు కంచ గచ్చిబౌలి భూముల పరిశీలన

**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు హెచ్‌సీయూకు పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీ వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పూర్తి వివరాలను సుప్రీంకోర్టుకు అందజేయనుంది. టీజీఐఐసీ ఈ భూముల చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరు నేడు,రేపు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయనున్నారు.

# గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే రాహుల్ లక్ష్యం

- **గ్రామీణ స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతానికి రాహుల్ ప్రాధాన్యం**
- **కుల గణన సర్వేకు కాంగ్రెస్ మద్దతు – సమాన వనరుల పంపిణీ లక్ష్యంగా నిర్ణయం**
- **జిల్లా అధ్యక్షులు విధాన నిర్ణయాల్లో కీలకపాత్రలో ఉండాలని ఏఐసీసీ నిర్ణయం**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల సమక్షంలో రాహుల్ గాంధీ పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అట్టడుగు వర్గాలు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సంకల్పించారని తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో బుధవారం జరిగిన ఏఐసీసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ తెలంగాణ కుల గణన అంశాన్ని ప్రస్తావించడాన్ని హర్షించారు. దేశంలోని సంపదను అందరితో సమంగా పంచుకోవాలన్నదే కాంగ్రెస్ సిద్ధాంతమని చెప్పారు. దండి సత్యాగ్రహం స్ఫూర్తితో కాంగ్రెస్ ముందుకు సాగుతోందని, సబర్మతి ఒడ్డునుంచి మరోసారి న్యాయ్ పథ్ ద్వారా దేశానికి నూతన సందేశం ఇచ్చేందుకు ఈ ప్లీనరీ సమావేశం ఉపయోగపడిందన్నారు.

కుల గణన సర్వే లాంటి చర్యల ద్వారా వనరులు, అవకాశాలను అందరికీ అందించాలన్న సంకల్పాన్ని కాంగ్రెస్ చూపించిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రారంభం నుంచి పార్టీ నిర్మాణంపై స్పష్టమైన ఆలోచనతో ఉన్నారని, గ్రామ స్థాయి బూత్ కమిటీల నుండి జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకత్వం వరకు సమగ్రంగా పునర్నిర్మాణం జరగాలని నిర్ణయించినట్టు తెలిపారు. జిల్లా అధ్యక్షులే తమ పరిధిలో జరిగే ప్రతి కార్యాచరణకు నాయకత్వం వహించాలని, త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేయబోతున్నామని భట్టి స్పష్టం చేశారు.

# హరీశ్‌రావుది వన్‌సైడ్ లవ్.. ఆయనకు ప్రేమ లేదు

- **కేసీఆర్‌కు హరీశ్ రావు మీద ప్రేమ లేదు**
- **కానీ హరీశ్ రావుకు కేసీఆర్‌పై ప్రేమ ఉంది..**
- **ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హరీశ్ రావుపై తీవ్ర విమర్శలు**
- **మీరు పడగొట్టిన రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నిలబెట్టిండు**
- **తెలంగాణలో మీకుటుంబమే నిలబడింది**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**


ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎంపీ చామల మాట్లాడుతూ.. "మీరు పడగొట్టిన రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నిలబెట్టిండు.. తెలంగాణలో మీకుటుంబమే నిలబడింది.. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ పరిస్థితి ఏంటో ఆయనకే తెలియదు.. మామకు వారసుడు అని పగటి కలలు కంటుండు.. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ మీటింగ్ సందర్భంగా నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పెట్టిన పోస్టర్లలో హరీష్ రావు ఫొటో లేదు.. 2009 లోనే హరీష్‌రావు కన్న కల చెదిరిపోయింది..

బామ్మర్ది కేటీఆర్ వచ్చాక హరీష్ రావు పరిస్థితి పార్టీలో అగమ్యగోచరంగా తయారైంది.. రాష్ట్రంలో బూతు పితమహులు కేసీఆర్.. కళ్ళు ఉండి చూడలేని, చెవులు ఉండి కూడా వినలేని కబోది హరీష్ రావు.. కాంగ్రెస్ లో బీసీ పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నాడు.. బీఆర్ఎస్ లో బీసీని ప్రెసిడెంట్ గా గాని కనీసం వర్కింగ్ పోస్ట్ అయినా ఇవ్వగలరా? బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సందర్భంగానైనా బీసీని పార్టీ అధ్యక్షుడుని చేయాలి అని" సవాల్ విసిరారు.

# తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటివి కాంగ్రెస్ ప్రభుత్వాలు

- **తెలంగాణలో ఆ పార్టీ నుంచి రేవంత్ రెడ్డే చివరి సీఎం**
- **బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సెటైర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(సిద్దిపేట పవర్):**



దేశవ్యాప్తంగా తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ లలో కాంగ్రెస్ అధికారంలో ఉందని.. ఆ మూడు రాష్ట్రాల్లోని ప్రభుత్వాల పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కులాగే ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. నిజాం పాలనలో రజాకార్లను తరిమికొట్టినట్లు దేశం నుంచి కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని ఆయన చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ మరోమారు అధికారంలోకి రావడం అసాధ్యమని, ఆ పార్టీ నుంచి రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని అన్నారు. రేవంత్ రెడ్డిలో అసహనం, అభద్రత కనిపిస్తోందని, ఆ ఆందోళనతోనే రాహుల్ గాంధీ మెప్పు కోసం బీజేపీపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులను అదుకోవాలి..

మొదటిపేజి తరువాయి



ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో హరీశ్‌రావు ఫోన్‌లో మాట్లాడారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి, పంట నష్టం అంచనా వేసి, నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని సూచించారు. ఆందోళనలో ఉన్న అన్నదాతలను అదుకోవాలని చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని అధైర్య పడొద్దని, ఆందోళన చెందొద్దని అన్నారు.

# అకాల వర్షా ల కు అగమైన అన్నదాతలు..





- వడ గండ్ల వాన తో రైతన్న అరుగాల కష్టం నేల పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేసిన హరీష్ రావు
- సిద్దిపేట నియోజకవర్గం లో వడగండ్ల వాన కు పంటలకు తీవ్ర నష్టం...
- ప్రభుత్వం వెంటనే 20 వేల రూపాయల పంట నష్ట పరిహారం అందించాలి..
- సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడి పంట నష్టం జరిగిన జాబితా ను ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరిన హరీష్ రావు
- వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటన చేయాలి..
- నిన్న కురిసిన అకాల వర్షా ల కు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు







**సిద్దిపేట పవర్, సిద్దిపేటఏప్రిల్10** సిద్దిపేట నియోజకవర్గం లో నిన్న బుధవారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను అదుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.. ఈ సందర్బంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజకవర్గం లో బుధవారం రాత్రి వడ గండ్ల వర్షం అన్నదాత లకు తీవ్ర నష్టం చేసిందని, రైతుల అరుగాళ్ల కష్టం నేల పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు..నియోజకవర్గం లో వరి, మొక్కజొన్న, మామిడి పంటల పై అకాల వర్షం తీవ్ర నష్టం చేసింద న్నారు.. నష్ట పోయిన పంటలకు 20వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారు లతో ఫోన్ లో మాట్లాడిన హరీష్ రావు వ్యవసాయ అధికారులను క్షేత్ర స్థాయి లో పర్యటన కు పంపాలని పంట నష్ట పై అంచనా వేసి నష్ట పోయిన రైతు ల జాబితా ను ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు.. ఆందోళన లో ఉన్న అన్నదాతలను అదుకోవాలని చెప్పారు.. రైతులు దైర్యం గా ఉండాలని అధైర్య పడొద్దని ఆందోళన చెందోద్దని ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందిస్తా అని హరీష్ రావు గారు హామీ ఇచ్చి రైతు లకు మనో ధైర్యాన్ని నింపారు..



## మిరిదొడ్డి పట్టణంలో నాగయ్య బ్రిడ్జి శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు

**దుబ్బాక. సిద్దిపేట పవర్ న్యూస్ :** మిరిదొడ్డి పట్ట ణంలో జిఎ ఐ ఎల్ కంపెనీ సహకారంతో, కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధుల ద్వారా సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించబోతున్న నాగయ్య బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు రైతులతో కలిసి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన తెలిపారు.

## ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలి

**ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**దుబ్బాక. సిద్దిపేట పవర్ న్యూస్** తెలంగాణ రాష్ట్రం లో ఇప్పుడు మహనీయుల. మాసం కనుక కొన్ని ఊర్లలో మహనీయులవిగ్రహాలు పాతవిగా కలర్ కానీ శితల అవస్థలో విగ్రలని మంచిగ చేసి ఘనంగా మహనీయులపండుగ వాతావరణం లో చేయాలనీ ఈరోజు ఎస్సీ. ఎస్టి. బిసి మైనారిటీ నాయకులందరం ఎస్సీ. ఎస్టి.కమీషన్ చేర్మెన్ బక్కి వెంకటయ్య దృష్టికి తీసికెళ్లినం ఎస్టి కమీషన్ చెర్మన్ సానుకూలంగా స్పందించినారు ర్యాకం శ్రీరాములు తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో చెర్మన్ మహనీయుల జాతర ఉత్సవాల ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని ఆయన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల జాతరగా యావత్ భారత దేశ ప్రజలు ఉత్సవాలు ప్రతి వాడ ప్రతి గ్రామంలో ప్రతి ఇంట మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తారని ఆయన అన్నారు.





## శివాయిపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**ఆర్డీఓ రమాదేవి....**

**మెదక్ సిద్దిపేట పవర్, ప్రతినిధి** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని మెదక్ ఆర్డీఓ రమాదేవి అన్నారు. మెదక్ మండలం లో శివాయిప ల్లి గ్రామం లోపిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆర్డీఓ రమాదేవి మాట్లాడుతూ.. యాసంగి సీజన్ వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి దాన్యంను దళారులకు అమ్మి మో సపోకుండా ప్రభుత్వ మద్దతు ధర 2320,2300 రూపాయలకు అమ్ముకొని రైతులు లాభ పడేలా ప్రా ధమిక వ్యవసాయ సహకార సంఘము, ఐకెపి ఆధ్వ ర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ప్రతి రైతు కొనుగోలు కేం ద్రాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల తహశీల్దార్, పిఏసి ఎస్ చైర్మెన్ హనుమంత్ రెడ్డి , సిఈఓ సాయి, ఏఈఓ భార్గవి,రైతులు పాల్గొన్నారు...




## తెలంగాణ జర్నలిస్టు సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరణ

**సిద్దిపేట పవర్, చేర్యాల టౌన్:** తెలంగాణ జర్నలి స్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ ఆదివారం రోజున సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని వి జయవంతం చేయాలని జర్నలిస్ట్ నాయకులు పిలు పునిచ్చారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి ఆరోపించా రు. గురువారం చేర్యాలలో ఏర్పాటుచేసిన జర్నలి స్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గోడ పత్రికను సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన చంద్రారెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్, ఇంటి స్థలాలు, జర్నలిస్టుల టవర్స్ వంటి హామీలు తుంగలో...





# డాక్టర్ సూర్య వర్మ సేవలు అమోఘం





- పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి
- కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటా
- నాకు ఆర్టిఏ మెంబర్ గా అవకాశం అందించిన పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు,పార్టీ నాయకులకు ధన్యవాదాలు
- ఆర్టిఏ మెంబర్ సూర్య వర్మ



**సిద్దిపేట పవర్, సిద్దిపేటఏప్రిల్10** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని.. అందుకు సూర్య వర్మకు రీజనల్ ట్రా న్స్పోర్ట్ మెంబర్గా అవకాశం రావడమే నిదర్శనమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. సిద్దిపేట జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమితులైన సూర్య వర్మ సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం కార్య క్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని సూర్య వర్మతో కలిసి మాట్లాడారు. ఎన్నికల కు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరు స్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు మెచ్చే పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి డాక్టర్ సూర్య వర్మ చేసిన సేవలను గుర్తించి ఆయనకు ఆర్టిఏ మెంబర్ గా అవకాశం కల్పించిందన్నారు. ఆయన ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో సాధించా లని ఆకాంక్షించారు. సూర్య వర్మ మాట్లాడుతూ ఆర్టీఏ మెంబర్గా తనకు అవకాశం కల్పించినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, పార్టీ నాయకుల కు ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ఆర్టిఏ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నవాటిని పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చొప్పదండి చంద్రశేఖర్, షాబోధీన్,పద్మ రెడ్డి,కనకయ్య,మహిపాల్,స్రవంతి తదితరులు పాల్గొన్నారు..







## కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి!!

- కాంగ్రెస్ వాళ్ళ కల్లబొల్లికథలు నమ్మవద్దు
- మండల బిజెపి అధ్యక్షులు బ్రాహ్మణపల్లి బాబు.

**సిద్దిపేట పవర్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తమ ఓటు బ్యాంకు ను పెంచుకోవడానికి బిఆర్ అంబేద్కర్ పేరును వాడుకోవడం సిగ్గుచేటు గతంలో అంబేద్కర్ గారిని పార్లమెంట్ కు రాకుండా అడ్డుకొని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ వాళ్ళది అది మరచి అంబేద్కర్ కు మేమే వారసుల మని ప్రజలను తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తు న్నారు. అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని భారతీయ జనతా పార్టీ మొదటి నుండి అభినందిస్తుంది. కాంగ్రెస్ వాళ్లు చేసే ఈ కుట్రను ప్రజలు గమనించా లని మేము కోరుకుంటున్నాము. ఏ చిన్న అవకాశం వచ్చినా ఓట్ల రాజకీయ కోసం తప్ప దేశాభివృద్ధి కోసం గానీ దేశ ఐక్యత కోసం గానీ కాంగ్రెస్ ప్రభు త్వం ఏనాడు కూడా పనిచేయలేదు మతాలవారీగా కులాల వారీగా విభజించి ముస్లింల అడుగులకు మడుగులోత్తుతూ అంబేద్కర్ పేరును వాడుకొని దేశ విచ్చినానికి పాల్పడుతున్న కాంగ్రెస్ యొక్క దుష్ట చర్యలను ఖండించాలని భారత ప్రజలను మేము కోరుతున్నాము అంబేద్కర్ రచించిన రా జ్యాంగంలో అనేక సవరణలు చేసి రాజ్యాంగాన్ని కించపరిచి ఎమర్జెన్సీ విధించి ముస్లిం చట్టాలకు స్వయం ప్రతిపత్తి కల్పించి దేశద్రోహానికి పాల్పడిన కాంగ్రెస్ చరిత్ర ప్రజలంతా గమనించాలి. ఎలాంటి ప్రపంచ న్యాయ సంఘటన జరగకుండా 370 ఆర్టి కల్ రద్దు వర్క్ బోర్డ్ బిల్లు సవరణలు ఒకే దేశం ఒకే చట్టం ఒకే దేశం, ఒకే ఎన్నిక వంటి జాతి పురోగతికి పాల్పడే చట్టాలను బిజెపి చేస్తుంటే కాంగ్రెస్ వాళ్లు సహించలేక ప్రాంతీయ విభేదాలు సృష్టించి పబ్బం గడపడానికి అవకాశం కోసం ఎదురుచూస్తుంది ఇలాంటి కుతంత్రాలను ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్ర జలను కోరుతున్నాము.



## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**సిద్దిపేట పవర్, చేర్యాల టౌన్:** ఈరోజు చేర్యాల పట్టణంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యక ర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల బాల నర్సయ్య, ముస్త్యాల నాగేశ్వరరావు, అంకుగారి శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తు న్నా రాష్ట్రంలో ఇప్పటికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బిఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేయడం తప్ప రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమి లేదని అన్నారు. వ్య వసాయంపై ప్రభుత్వానికి ముందు చూపు లేక నీటి కరువును తీసుకొచ్చారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభి వృద్ధి పనులు తప్ప ఇప్పటికి ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేకపోవడం విచారకరమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి జరిగే భారీ బహిరంగ సభకు విజయవంతం చేయడానికి పట్టణంలోని అన్ని వార్డుల మాజీ కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జిలు వార్డు అధ్యక్ష కార్యదర్శులు పార్టీ కార్య కర్తలు పట్టణం నుండి ప్రజలను అధిక సంఖ్యలో తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి,పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, నాయకులు పుర్మ వెంకట్ రెడ్డి, శివ గారి అంజయ్య,తాడం రంజిత కృష్ణమూర్తి, బి రెడ్డి ఇన్నారెడ్డి, ఎండి ఇక్బాల్,యాట యాదగిరి, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, మానస గౌడ్, పాక పరశురాములు, ఎర్రోళ్ల రామచంద్రం, కాశెట్టి బాగయ్య, యాట బిక్షపతి, రాచకొండ శీను,ఒ గ్గు శ్రీశైలం, భూమిగారి రాజేందర్, పచ్చిమట్ల బాచి, కందుకూరి సిద్ధి లింగం గుప్తా, ఉట్కూరి అమర్ గౌడ్, రాచకొండ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగాన్ని మనమే పరిరక్షించుకుందాం

- సిద్ధిపేట పట్టణంలోని 31.32.43 వార్డులో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ. పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్ధిపేట పవర్, సిద్ధిపేట;**రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకుందాం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరి కృష్ణ. పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను పట్టణంలోని 31 32 43 వ వార్డులలో వార్డ్ కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం పూర్ణిమ వహబ్ బైరి సాయి ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ. పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. అన్ని వర్గాల వారితోపాటు మైనార్టీ వర్గానికి కూడా బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్ బొమ్మల యాదగిరి ముద్దమ్ లక్ష్మి పూజల గోపికృష్ణ. మార్క సతీష్‌గౌడ్ కరీముద్దీన్ వహీద్ ఖాన్ నర్సింగ్ యాదవ్ గయాజుద్దీన్ చాంద్ సంతోషా అజ్మాత్ అర్షాద్ నజ్జూ. రేణుకా మార్క పద్మ. సలీం. స్రవంతి రజిని సన ఇమ్రాన్ అలీ రాకేష్ సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ జర్నలిస్ట్ గా శ్రీధర్ కు
# అవార్డు రావడం హర్షనీయం..

- ఉగాది పురస్కారాల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాకు దక్కిన గౌరవం...
- ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్...



**మెదక్ సిద్ధిపేట పవర్, ప్రతినిధి** తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (టిజెఎస్ఎస్) ఉత్తమ జర్నలిస్ట్ లకు ఉగాది పురస్కారాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పత్రికలు, ఛానెల్స్ లలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లను ఎంపిక చేయడం జరిగిందని అందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి వి6 వెలుగు ప్రతినిధి తిమ్మన్నగారి శ్రీదర్ కు అవార్డు దక్కడం హర్షనీయం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం మెదక్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడారు. మెదక్ జిల్లా జర్నలిస్ట్ ల సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు. వార్తలు ప్రజలను చైతన్య పర్చడమే కాకుండా ప్రజలకు వారధిగా వార్తలు నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా నుంచి అవార్డును కైవసం చేసుకున్న జర్నలిస్ట్ తిమ్మన్నగారి శ్రీధర్ కు అభినందలు తెలియజేశారు...

## హక్కులని అడుక్కోకుండా
# పోరాడి సాధించు కోవాలి

**సబ్బండ కులాల సమాలోచన రౌండ్ టేబుల్ సమావేశం లోవక్తల ఉద్ఘాటన**

**సిద్ధిపేట పవర్, సిద్ధిపేట ఏప్రిల్ 10:**బీసీల వెనుకబాటుకి చదువు అందక పోవడమే ప్రధాన కారణమని, అధికార పార్టీలు పేదలకు చదువుని అందించడంలో కుట్ర కోణం దాగి వుందని గురువారం సబ్బండ కులాల సమాలోచన పై స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది లగిశెట్టి సాయిబాబా అన్నారు.ఈ సమావేశానికి బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కాజిపేట సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఓట్ల కోసమే బీసి ప్రముఖులను, వారి అశయాలను తుంగల తొక్కి ప్రభుత్వాలు అవమానిస్తున్నాయని సాయిబాబా అన్నారు. అగ్ర వర్గాల వారు దోచుకోవడానికి రాజకియాలను ఎంచుకుంటున్నారని మండి పడ్డారు.లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు మాట్లాడుతూ పుట్టుకతో, కులం తో, మతంతో నిమిత్తం లేకుండా అందరికీ ఎదిగే అవకాశాలు కల్పించే రాజకీయాలు రావాలన్నారు.బీసీ సంరక్షణ కమిటి రాష్ట్ర కన్వీనర్ బోయ రాములు మాట్లాడుతూ కులాలుగా విడిపోయినా బిసిలు గా ఒక్కటై రాజ్యాధికారం వైపు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ప్రముఖ జర్నలిస్టు సూర్యం మాట్లాడుతూ ఒకే సామాజికవర్గం పాలకవర్గం కాకూడదని, రాష్ట్రంలో సెంటిమెంట్ రాజకీయాలు అధికమని, బీసీ సెంటిమెంట్ రాబోయే ఎన్నికలలో ప్రధాన భూమిక వహిస్తుందని అన్నారు. బిసి రాష్ట్ర నాయకులు ఉడుత మల్లేశం మాట్లాడుతూ సిద్ధిపేట వేదికగా బిసిఉద్యమానికి పునాది రాళ్ళము మనమే కావాలని అన్నారు. సామాజిక కార్యకర్త అనాజిపూర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ వృత్తులు నిరాదరణకు గురికావడంతో యువత ఉపాధికై పరిగెడుతున్నారని , ఇది మంచి పరిణామంకాదనిప్రభుత్వాలుపరిష్కరించాలన్నారు. నాయకులు శానంగారి చంద్రశేఖర చారి మాట్లాడుతూ బీసీలు అత్యధిక జనాభా కలిగి వున్నా ఒక్కటీగా లేకపోవడం వల్లనే రాజకీయంగా ఎదగ లేకపోతున్నారని, బీసీలు గ్రూపులుగా ఏర్పడి ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఏకం చేసి అధికారం చేపట్టాలన్నారు. డి టి ఎఫ్ సత్తయ్య మాట్లాడుతూ పోరాటాలలో ముందుండి, పాలకుల కుట్రలను చేదించి, తమ హక్కుల సాధనలో వెనుక ఉండి పోయామన్నారు. యువ న్యాయవాది చెన్నకేశవ మాట్లాడుతూ మెజార్టీ వర్గం అయినా రాజకీయంగా ఎదగ లేక పోయామని, అవగాహన పెంచుకొని ధృడ సంకల్పంతో ముందడుగు వేస్తే రాబోయే కాలంలో బిసిలదే విజయమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కొత్తపల్లి రాజెందర్. భిక్షపతి, సదాశివ, దానంపల్లి సత్యనారాయణ, అశోక్ , రమేష్, యం. శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



## హైవే స్ట్రీట్ లైట్ వెలగడం లేదని ఎంపీడీవో కు ఫిర్యాదు

**కౌడిపల్లి సిద్ధిపేట పవర్, ప్రతినిధి :**మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఐ స్మార్ట్ దీపాలు వెలగడం లేదని ఎంపీడీవో కు గురువారం రోజున వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఐమాస్ట్ దీపాలు వెలుగాక పోవడంతో రాత్రి రహదారిపై ప్రమాదాలు, దొంగతనాలు జరుగుతున్నాయని దీనితో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. త్వరగా సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోను కోరడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖేష్ , సంజీవ్ ,జక్కి బాయ్ తదితరులు పాల్గొన్నారు



## నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన కు

- ఆనాటి రోజులు అంటే ఇవేనా....
- సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల లేమితో ప్రజల ఇక్కట్లు.
- సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను కాపాడాలి.
- సిద్దిపేట ఆసుపత్రిని దిక్కు దివానా లేకుండా గాలికి వదిలేశారు.
- ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలి...
- తెలంగాణ రాష్ట్ర మాజీ నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం....

**సిద్ధిపేట పవర్, సిద్ధిపేట;** నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన కు అనే నానుడి నుండి పోతే సర్కారు దవాఖాన కే పోతా అనేలా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ దవాఖానాలను అభివృద్ధి చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ నేను పోను బిడ్డో సర్కారు దావకానకు అనేలా ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మాజీ నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సిద్ధిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ మంత్రి హరీష్ రావు అన్ని రకాల ఏర్పాట్లు చేశారని.... సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రి అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ ఉండేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు కనీస వైద్యం కూడా అందడం లేదని వాపోయారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటు లో ఉండాల్సిన ఆంటీబయాటిక్స్ కూడా డిస్పెన్సరీలో లేకపోవడం బాధాకరమన్నారు. రోగుల అటెండర్లకు కనీస టాయిలెట్ సౌకర్యాలు కూడా లేవని వీటిని వెంటనే మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేట గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి పై నమ్మకంతో పక్క జిల్లాల నుండి కూడా డెలివరీ కోసం, మెరుగైన వైద్యం కోసం ఇక్కడికి వచ్చేవారని...... ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 500 కు పైగా జరిగే డెలివరీల సంఖ్య 300 కు తగ్గిందని...... ఆసుపత్రిలో సౌకర్యాలను దిక్కు దివానా లేకుండా గాలికి వదిలేసారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనారాలని అన్నారు. గత ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలుపరిచిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్స్ వంటి పథకాలు అమలు పరచాలని, పేద ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరారు. సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఒక వ్యక్తి పాము కాటు వేసిందని చికిత్స కోసం వస్తే కనీసం మెడిసిన్ లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. డ్యూటీ డాక్టర్ అందుబాటులో ఉండి చికిత్స కోసం మందులు రాస్తే బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందని..... కుట్లు వేయడానికి దారం, కాటన్ కూడా లేకపోవడం బాధాకరమన్నారు. సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి ఆసుపత్రికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను కాపాడాలన్నారు. ఇప్పటికైనా రాజకీయ బేశజాలకు పోకుండా సిద్ధిపేట ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని.... లేనిపక్షంలో ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కౌన్సిలర్లు సుందర్, మణిదీప్ రెడ్డి, నాయకులు మోహిజ్, నాగరాజు, సయ్యద్, కంఠం రాజు, అహ్మద్ పలువురు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి

**కౌడిపల్లి సిద్ధిపేట పవర్, ప్రతినిధి:**రైతులు ధాన్యంలో తీమశాతం 17 ఉండేలా చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ సూచించారు గురువారం మండల పరిధి వెల్మకన్న గ్రామంలో వరి కోసే పంట పొలాలను ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించారు దీనిలో భాగంగా హార్వెస్టర్ డ్రైవర్ కు ఆర్ పి ఎం 1820 ఉండేలాగా చూడాలని, బ్లోయార్ ఆన్ లో ఉంచాలని అలాగే బి 2 గేర్ లో హార్వెస్టర్ నడపాలని హార్వెస్టర్ డ్రైవర్ కు సూచించారు. రైతులకు తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలని, కోత సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు,నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే వరి కొనుగోలు కేంద్రాలకు తరలించాలి అని తెలపారు. ఈ కార్యక్రమంలో ఏ వో స్వప్న , ఏ ఈ ఓ సాహితి, రైతులు పాల్గొన్నారు.





## రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.51వేల విరాళం

**సిద్ధిపేట పవర్, నంగునూరు, ఏప్రిల్ 10:** నంగునూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద తాళ్లల్లో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త దాసరి లింగమూర్తి(దాసు) రూ.51 వేల విరాళం అందజేశారు. ఈ మేరకు దేవాలయ రూ.51 వేలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోల రాజు, తాళ్లపల్లి వీరయ్య గౌడ్, కోల సతీష్,గోనేపల్లి శివ గౌడ్, కోల యాదగిరి గౌడ్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తమ గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయానికి తమ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దాసరి లింగమూర్తి(దాసు) తన వంతుగా సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. రాంపూర్ మాజీ సర్పంచ్ అనగోని లక్ష్మీ కుమారుడు అనగోని పరశురాములు గౌడ్ 10,000 పదివేల విరాళం అందజేశారు ఈ మేరకు గురువారం విరాళం డబ్బులను గౌడ సంఘం సభ్యులు జాగిరు ఎల్లా గౌడ్, బూరుగు నరసింహులు గౌడ్ ఆరే శ్రీనివాస్ గౌడ్ తదితరులకు గురువారం అందజేశారు



## జై బాపు జై భీమ్ జై సంవిధాన్

**సిద్ధిపేట పవర్, దూల్మిట్ట 10 ఏప్రిల్** ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మరియు జనగామ డీసీసీ అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాప్రెడ్డి గారి సూచనలతో దూల్మిట్ట మండలం లింగపూర్ గ్రామం లో ఈ రోజు మండల అధ్యక్షులు కోల సాయిల్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ శివరాత్రి కుమారస్వామి గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ జీవన్ రెడ్డిగారు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు గిరి కొండల్ రెడ్డి మరియు,జిల్లా ప్రధానకార్యదర్శి మాజీ సర్పంచ్ సంధిటి లక్ష్మి రెడ్డీ జనగాం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్ మండల ఉపాధ్యక్షులు నాగిల్ల బుచ్చిరెడ్డి, దూల్మిట మద్దూరు బ్లాక్ అధ్యక్షురాలు నాగిల్ల భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు గునుకుల రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహులు ,మండల ఉపాధ్యక్షురాలు అనిత లింగాపురం ఎక్స్ సర్పంచ్ గద్దల చంద్రయ్య, మల్లమ్మ అయిలయ్య మరియు అన్ని గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ వార్డ్ సభ్యులు కొమురవెల్లి డైరెక్టర్, బెక్కల్ డైరెక్టర్ గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలు రాజుపేట పద్మ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు, యూత్ నాయకులు, లింగాపురం గ్రామంలోని అందరూ పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా దొంతుల సత్యానందం ఏకగ్రీవంగా ఎన్నిక

**సిద్ధిపేట పవర్, నంగునూరు, ఏప్రిల్ 10:**సిద్ధిపేట జిల్లా ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా దొంతుల సత్యానందం, ప్రధాన కార్యదర్శిగా జలిగామ వెంకటయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రైమరీ స్కూళ్ల లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పైన స్కూల్లో సమస్యల పై తమతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా నూతన కార్యవర్గం చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి అంబటి సిద్దయ్య, కార్యదర్శి సత్యనారాయణ, కార్యదర్శి హరిహర ప్రసాద్, శ్యాంసుందర్ రావు, సత్యనారాయణ, నాగభూషణం, రమేష్, దేవయ్య శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దేవర కనకయ్య విద్యాశాఖ అధికారి ని కలిసిన వారిలో ఉన్నారు. నూతన సంఘం గౌరవ సలహాదారులు రంగారావు, శంకర్, శ్రీరామ్ శ్రీనివాస్, పద్మా రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

